పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

బుధవారం WEDNESDAY 23.4.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 298 ‖ వెల (Price) రూ.6.50 | దశమి

బుధవారం, సూర్యోదయం: 5-55, సూర్యాస్తమయం: 6-34. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: దశమి సాయంత్రం 4-44 వరకు. నక్షత్రం: ధనిష్ఠ పగలు 12-07 వరకు. వర్జ్యం: సాయంత్రం 6-54 నుంచి రాత్రి 8-25 వరకు. రాహుకాలం: పగలు 12-14 నుంచి పగలు 1-49 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-49 నుంచి పగలు 12-39 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-00 నుంచి తెల్లవారుజామున 5-31 వరకు.

25 BRS కౌంట్‌డౌన్ 4

# కశ్మీర్‌లో ఉగ్ర ఘాతుకం




## 26 మంది పర్యాటకుల కాల్చివేత

## కాల్పుల్లో మరో 20 మందికి గాయాలు

- మినీ స్విట్జర్లాండ్ బైసరాన్‌లో ఘటన.. తమ పనేనన్న 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'
- మృతుల్లో తెలంగాణ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి మనీశ్ రంజన్
- దారుణానికి పాల్పడినవారిని వదిలిపెట్టబోం.. మోదీ హెచ్చరిక › 11

భూతల స్వర్గం జమ్ముకశ్మీరులో రక్తపుటేరులు పారాయి. మినీ స్విట్జర్లాండ్‌గా పిలుచుకునే పహల్గాంలోని బైసరాన్ కాల్పుల మోతతో దద్దరిల్లింది. విహార యాత్ర కోసం వచ్చిన పర్యాటకులకు అంతులేని విషాదాన్ని మిగిల్చింది. ప్రకృతి అందాలను చూసి పరవశించి సేద తీరుతున్న పర్యాటకులపై మంగళవారం మధ్యాహ్నం ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. ఎవరు, ఎందుకు చంపుతున్నారో అర్థం గాక పర్యాటకులు నిశ్చేష్టులయ్యారు. తేరుకునే సరికి పలువురు రక్తపు మడుగులో విగత జీవులై కనిపించారు. నిమిషాల్లో అంతా జరిగిపోయింది. వచ్చిన దారిలోనే ఉగ్రవాదులు అడవిలోకి పారిపోయారు. ఊరుకాని ఊరిలో, భాష రాని ప్రాంతంలో తమ వారిని కాపాడుకునేందుకు సహాయం కోసం బాధితుల కుటుంబసభ్యులు ఆర్తనాదాలు చేశారు. కాపాడేందుకు అక్కడ దవాఖాన లేదు. డాక్టర్లు అంతకన్నా లేరు. పహల్గాం చేరుకోవడానికి వాహనాలు కూడా సమీపంలో లేవు. ఎక్కడ చూసినా పిట్టల్లా రాలిపోయిన పర్యాటకులతో ఆ ప్రదేశం మరుభూమిని తలపించింది. సైనిక హెలికాప్టర్లు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను తరలించే వరకు అక్కడ భయానక వాతావరణం నెలకొని ఉంది. ఉగ్రతూటాలకు 26 మంది మరణించగా, మరో 20 మందికి పైగా గాయపడ్డారు.






కష్టకాలంలో తమకు అండగా నిలిచిన బీఆర్‌ఎస్‌పై లగచర్ల వాసులు అభిమానాన్ని చాటుకున్నారు. ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ కోసం ఉడతా భక్తిగా లక్ష రూపాయల విరాళాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంగళవారం అందించారు. › 2

# సిగ్గుంటే రాజీనామా చెయ్!

## రేవంత్.. ముక్కు నేలకు రాసి లగచర్ల రైతులకు క్షమాపణ చెప్పు

- హెచ్‌ఆర్సీ నివేదిక సర్కారుకు చెంపపెట్టు.. రేవంత్ ప్రైవేట్ సైన్యంలా పోలీసులు
- ఆడ, మగ తేడా లేకుండా తీవ్రదాడులు.. ఆ పోలీసులందరినీ డిస్మిస్ చేయాల్సిందే
- కమిషన్ ఆదేశాలను 6 వారాల్లో అమలు చేయాలి.. లేదంటే సుప్రీంను ఆశ్రయిస్తం
- లగచర్ల బాధితులకు అండగా నిలుస్తం.. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు లగచర్ల వాసుల విరాళం

కేటీఆర్‌కు లక్ష చెక్కు అందజేత

కృతజ్ఞతలు తెలిపిన కేటీఆర్







